మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 44
పేజీలు : 3
ఆదివారం 31.08.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

## ఎమ్మెల్సీలుగా...

# కోదండరాం, అజారుద్దీన్





## సెప్టెంబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు



- రిజర్వేషన్లపై 50శాతం పరిమితి ఎత్తివేత
- కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

**టి మీడియా, ఆగస్టు 30, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి మంత్రివర్గం ఆమోదించింది. అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ జరిగింది. సెప్టెంబర్ లోనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. సర్కార్ తాజా నిర్ణయంతో సెప్టెంబర్ లోగా ఎన్నికలు నిర్వహించనుంది.లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

### సంచలన నిర్ణయం

ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్.. సెప్టెంబర్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.అంతేకాకుండా.. రిజర్వేషన్లలో సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. స్పెషల్ జీవోతో ఎన్నికలకు వెళ్లాలని డెసిషన్ తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని నిర్ణయం తీసుకుంది. అయితే.. ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టే అవకాశం ఉంది.

### ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను తెలంగాణ కేబినెట్ ఎంపిక చేసింది. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ ఎంపికపై కేబినెట్‌లో చర్చ జరగగా.. వీరి పేర్లకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్సీగా అజారుద్దీన్ ఎంపిక ఆసక్తికరంగా మారింది.కాగా.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎన్నికను రద్దు చేసింది సుప్రీంకోర్టు. అయితే.. అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ ను ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారింది.

# జమ్మూకశ్మీర్‌లో... కొండచరియలు విరిగిపడి 10మంది మృతి



- ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు
- మరో చోట ముగ్గురు గల్లంతు

**టి మీడియా, ఆగస్టు 30,రియాసి:**

జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. రియాసి జిల్లా, మహోర్?లోని మారుమూల గ్రామమైన బద్దర్?లో భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీనితో ఒకే కుటుంబంలోని ఏడుగురు మరణించారు. అందులో తల్లిదండ్రులు సహా ఐదుగురు చిన్న పిల్లలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు రాంబాన్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, నలుగురు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.

### కొట్టుకుపోయిన ఇళ్లు

'రియాసి జిల్లాలోని బద్దర్ గ్రామంలో కొండ చరియలు విరిగిపడి నివాస భవనంపై పడ్డాయి. దీనితో ఆ భవనం నేలమట్టం అయ్యింది. అందులో చిక్కుకున్న ఏడుగురు మరణించారు. మృతదేహాలను వెలికి తీసేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. భారీ వరదల వల్ల ఈ ప్రాంతంలోని పలు ఇళ్లు కూడా కొట్టుకుపోయాయి, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. వరదల ధాటికి పలువురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక అధికారులను బృందాలుగా పంపుతున్నాం' అని అధికారులు తెలిపారు.

### భారీ వర్షాలు కురిసే అవకాశం

మరోవైపు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. శని, ఆదివారాల్లో పూంఛ్, కిశ్త్‌వాడ్, జమ్మూ, రాంబన్, ఉధంపుర్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దీనితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుంచి దూరంగా వెళ్లాలని అధికారులు కోరారుజమ్మూకశ్మీర్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అక్కడి నదులు ఉప్పొంగిపొర్లుతున్నాయి. వరదల ధాటికి జమ్మూ- శ్రీనగర్ జాతీయరహదారితో సహా పలు ప్రాంతాల్లోని ప్రధాన మార్గాలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా ఉధంపూర్ జిల్లాలోని జఖేనీ, చెనాని మధ్య కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇక్కడ రెండు వేలకుపైగా వాహనాలు నిలిచిపోయాయి.ఇటీవల మచైల్ మాతా దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై క్లౌడ్ బరస్ట్? విరుచుకుపడింది. ఈ ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గల్లంతు అయిన విషయం తెలిసిందే. ఈ విషాదం నేపథ్యంలో స్థానిక అధికారులు యాత్రను నిలిపివేశారు.

# అల్పపీడనం ప్రభావం

## తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు

**టీ మీడియా ,ఆగస్టు 30 ,హైదరాబాద్:**

తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. వరదలు ముంచెత్తగా జనజీవనం అస్తవ్యస్తమైంది. తాజాగా వాతావరణశాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది.



మిగతా 3లో..

# రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి

## సీఎం చంద్రబాబు

### ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యతనాది

**టి మీడియా, ఆగస్టు 30,కుప్పం:**



నియోజకవర్గ ప్రజలకు ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన జల సంకల్పాన్ని దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పంలోని పరమసముద్రం చెరువుకు కృష్ణా జలాలు చేరుకున్న సందర్భంగా జలహారతి ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు.దేశానికే అన్నదాతగా కృష్ణా, గోదావరి రైతులు తయారయ్యారని, గోదావరి జిల్లాల్లో ఎక్కడికెళ్లినా కాటన్‌దొర విగ్రహాలుంటాయని చెప్పారు. కాటన్‌దొరను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటారంటే ఆయన చేసిన సేవనే కారణమని అన్నారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు మిగులు జలాలు రాయలసీమకు తరలించాలని సంకల్పించారని, రాయలసీమలో కరవు వస్తే పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి

మిగతా 3లో..

# గణపతి బప్ప మోరియా రావాలయ్యా యూరియా

## సచివాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్

**టీ మీడియా ,ఆగస్టు 30 ,హైదరాబాద్ :**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతలు ధర్నాకు దిగారు. అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేశారు. అనంతరం విడుదల చేశారు.ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. “గణపతి బప్పా మోరియా – కావాలయ్యా యూరియా” అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. “రేవంత్ దోషం – రైతన్నకు మోసం” అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# మీ కపట నాటకాలు ఆపండి

- బిఆర్ఎస్ నేతలపై మంత్రి తుమ్మల ధ్వజం

**టీ మీడియా ,ఆగస్టు 30 ,హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు యూరియా కొరతపై చేస్తున్న ఆందోళనలను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఖండించారు. ఇదంతా కపట నాటకమని మండిపడ్డారు. యూరియా కొరతకు రాష్ట్ర ప్రభుత్వం కారణమా? లేక కేంద్ర ప్రభుత్వమా.. కారణమేదో మీకు తెలియదా? యూరియా సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలోని విషయమని పదేళ్ల మీ పాలనలో మీకు తెలియదా? అంటూ బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. రైతుల ముసుగులో మీ ప్రేరేపిత ఉద్యమాలు ప్రజలు హర్షిస్తారా ? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారం లేదనే అక్కసుతో రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం ఎవరి కోసం అంటూ ప్రశ్నించారు. జియో పాలిటిక్స్ వల్ల దేశీయ ఉత్పత్తి డిమాండ్‌కు తగ్గట్టు లేక యూరియా కొరత ఉంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఎందుకు అంటూ మండిపడ్డారు. యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రశ్నించకుండా రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు ఎందుకని ఫైర్ అయ్యారు.రేవంత్ రెడ్డి పాలనలో మూడు పంట కాలాల్లో యూరియా కొరత లేనీ విషయం మీకు తెలియదా, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఉంటే సీఎం రేవంత్ పై మీ శాపనార్థాలు ఏంటి? అని నిలదీశారు. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేస్తేనే తెలంగాణకు యూరియా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతాంగం ప్రయోజనాల కంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు చేసే నాటకాలు రైతులు నమ్మే స్థితిలో లేరని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# కొండపోచమ్మసాగర్ నిర్మాణంలో అక్రమాలు

- మట్టిపేరుతో రూ.కోట్ల ప్రభుత్వ సొమ్ము పక్కదారి

**టి మీడియా, ఆగస్టు 30, హైదరాబాద్ బ్యూరో :**

కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంలో భారీగా అక్రమాలు చోటుచేసుకున్నాయని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పేర్కొంది. రిజర్వాయర్ ముంపు భాగంలోనే మట్టి తవ్వి దూరం నుంచి తీసుకొచ్చినట్లుగా బిల్లు చేశారని, ఈ వ్యవహారంలో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని తెలిపింది. రిజర్వాయర్ లోపలి భాగంలో 500 మీటర్ల తర్వాత ఒప్పందం ప్రకారం ఒకటిన్నర మీటర్ల లోతు వరకే మట్టి తవ్వాల్సి ఉంటుంది. కానీ ఇంకా ఎక్కువ లోతు తవ్వారు. అది కూడా కట్టకు 156 మీటర్ల దూరం నుంచి తవ్వినట్లుగా తేలింది. ఇందుకు 35 మంది ఇంజినీర్లు బాధ్యులు' అని పేర్కొన్న విజిలెన్స్ కొందరిపై క్రిమినల్ చర్యలకు కూడా సిఫార్సు చేసినట్లు తెలిసింది.గుత్తేదారు నుంచి వసూలు చేయాలి : 'రిజర్వాయర్ పరిధిలో తీసిన మట్టిని వినియోగించి దూరం నుంచి తీసుకొచ్చినట్లుగా రికార్డు చేశారని దానికి సంబంధించిన మొత్తం గుత్తేదారు(కాంట్రాక్టర్) నుంచి వసూలు చేయాలని విజిలెన్స్? విభాగం సిఫార్స్? చేసినట్లు సమాచారం. అలాగే ముంపు ప్రాంతంలోనూ, చిన్ననీటి వనరుల్లోనూ సాధారణ మట్టితోపాటు నల్లరేగడి మట్టిని వినియోగించుకోవడం వల్ల సర్కారుకు జరిగిన నష్టానికి రూ.86 కోట్లు, ముంపు ప్రాంతంలో అంచనా వేసిన మట్టి కంటే ఎక్కువ తవ్వి వినియోగించుకొన్న మొత్తానికి రూ.55 కోట్లు వసూలుచేయాలని సిఫార్సు చేసినట్లుగా తెలిసింది. అసలు మొత్తం బయటి నుంచి ఎంత మట్టిని తెచ్చారో అంచనా వేయాలి విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్ నివేదించినట్లు సమాచారం.కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంపైన, రిజర్వాయర్‌కు నీటిని సరఫరా చేసే వ్యవస్థపైన వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ 4 రోజుల క్రితం నీటిపారుదల శాఖకు, విజిలెన్స్ కమిషన్‌కు తన నివేదికను సమర్పించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కొన్ని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణానికి ముంపు ప్రాంతంలో 1.5 మీటర్ల లోతు వరకు మట్టిని తీసి ఉపయోగించుకోవచ్చని, కోటి 29 లక్షల ఏడువేల క్యూబిక్ మీటర్ల మట్టి లభ్యమవుతుందని అంచనా అధికారులు వేశారు. అయితే రూల్స్?ను ఉల్లంఘించి గుత్తేదారు మట్టి తవ్వినా నిర్మాణ, నాణ్యతా విభాగం ఇంజినీర్లు పట్టించుకోలేదు. ఈ చర్య రిజర్వాయర్ బండ్ పటిష్టత, భద్రతపై పలు సందేహాలను రేకెత్తిస్తోంది.బండ్‌కు 500 మీటర్ల లోపు మట్టి తీయడమే కాకుండా ఒకటిన్నర మీటర్ల లోతుకు మించి తవ్వకం చేపట్టినట్లుగా 2018 నవంబరు 21న తీసిన ఫొటోల ఆధారంగా తేలింది.రిజర్వాయర్ మొత్తం




పనికి సంబంధించి మూడు కోట్ల 66 లక్షల 81,152 క్యూబిక్ మీటర్ల మట్టిని వినియోగించగా, ఇందులో రెండు కోట్ల 49 లక్షల 32,692 క్యూబిక్ మీటర్లు రిజర్వాయర్ ముంపులో తీశారు. ముంపు ప్రాంతంలో 1.5 మీటర్లకు బదులుగా 2.75 మీటర్ల లోతు తీయడం వల్లే ఇది సాధ్యమైంది.మిగిలిన కోటి 17 లక్షల 48,460 క్యూబిక్‌మీటర్లు మట్టిని బయట క్వారీలు, ప్రైవేటు పట్టా భూముల నుంచి తీసుకొచ్చారు. బయట ఇన్ని క్యూబిక్ మీటర్ల మట్టిని తీయాలంటే 1,935.4 ఎకరాలు అవసరం. కానీ బిల్లులు చెల్లించేటప్పుడు ఎంత దూరం నుంచి, ఏ భూమి నుంచి ఎంత మట్టి తెచ్చారనే విషయానికి సంబంధించి లెక్కలు లేవు. 17 గ్రామాలు, ఐదు చిన్ననీటి చెరువుల నుంచి మట్టి తెచ్చినట్లు నీటిపారుదల శాఖ(ఇరిగేషన్ డిపార్ట్?మెంట్) చెప్పింది. ఈ వివరాల ఆధారంగా ఏడు గ్రామాల్లో పరిశీలించి రైతులతో మాట్లాడగా, 40 నుంచి 50 ఎకరాల భూమిలో 21.24 లక్షల క్యూబిక్ మీటర్లు, మిగిలిన 10 గ్రామాల్లో 30.35 లక్షల క్యూబిక్‌మీటర్లు తీసినట్లుగా తేలింది. 5 చిన్ననీటి చెరువుల నుంచి 20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తీసినట్లు ఇరిగేషన్ శాఖ నివేదించింది. ఈ లెక్కల ప్రకారమే బయటి నుంచి తెచ్చింది 71.59 లక్షల క్యూబిక్ మీటర్లు.కోటి 17 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని బయటి నుంచి తెచ్చినట్లుగా నివేదించిన ఇరిగేషన్ డిపార్ట్?మెంట్ ఇందుకు సంబంధించిన ఆధారాలను చూపడంలో పూర్తిగా విఫలమైంది. ఈ మొత్తం వ్యవహారంలో బాధ్యులైన సంబంధిత ఇంజినీర్లపై చర్యలు తీసుకోవాలి" అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఫార్సు చేసింది. అలాగే 8 మంది ఇంజినీర్లపై క్రిమినల్ చర్యకు సిఫార్సు చేసింది. ఇందులో పదవీ విరమణ(రిటైర్డ్? అయినవారు) చేసిన వారు, సర్వీసులో ఉన్నవారు కూడా ఉన్నారు.

గతంలో మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన దర్యాప్తులో క్రిమినల్ చర్యలకు విజిలెన్స్ సిఫార్సు చేసిన వారు కూడా ఉన్నారు. మిగిలిన వారిపై వారి తప్పుల ఆధారంగా సాధారణ చర్యలను సిఫార్సు చేసింది. కొండపోచమ్మకు నీటిని సరఫరా చేసే వ్యవస్థలోనూ కొన్ని లోపాలను ఎత్తి చూపినట్లుగా తెలిసింది.

## పెన్షన్‌కు అప్లై చేసుకున్న జగదీప్ ధన్‌ఖడ్

**టి మీడియా, ఆగస్టు 30, ఢిల్లీ బ్యూరో:**

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశమైంది. అయితే, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నారు.ధనఖడ్ గతంలో రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికైన విషయం తెలిసిందే. 1993 నుంచి 1998 వరకూ అజ్మేర్‌లోని కిషన్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. నిబంధనల ప్రకారం.. రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే రూ.35వేల పించనుకు అర్హులు. ఈ రూల్స్ ప్రకారం.. ఆయన 2019 జులై వరకూ మాజీ శాసనసభ్యుడిగా ధన్‌ఖడ్ పెన్షన్ పొందారు. అయితే, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులవడంతో పెన్షన్ ఆగిపోయింది. 2019 నుంచి 2022 మధ్య పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా నియమితులయ్యారు. ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా తన పదవీకాలం ముగియడంతో మాజీ ఎమ్మెల్యేగా తన పెన్షన్‌ను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ధన్‌ఖడ్ రాజస్థాన్



అసెంబ్లీ సచివాలయానికి కొత్తగా దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని తాజాగా వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.కాగా, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేకు రూ.35వేల పెన్షన్ వస్తుంది. అంతేకాదు వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపు కూడా ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ ఎమ్మెల్యేకి 20 శాతం అదనపు పింఛను అందుతుంది. 80 ఏళ్లు దాటితే అది 30 శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ధన్‌ఖడ్ వయసు 74 ఏళ్లు కావడంతో ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కింద రూ.42 వేల వరకు వస్తుంది.

## మెడ్రన్ దోబీ ఘాట్‌లు నిర్మించాలి

**టీ మీడియా,ఆగస్టు 30,మంచిర్యాల :**



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం, మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో శనివారం తోళ్ళ వాగు వద్ద బట్టలు ఉతుకుతున్న రజకుల సమస్యల గురించి అడిగి తెలుసుకున్న జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు,తోళ్ళ వాగు మీద ఆధారపడి 20 రజక కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి గత 30.సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారు.నేటికీ ప్రభుత్వాలు మారుతున్నాయి.కానీ రజకల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో మోడ్రన్ దోబీఘుట్లు డిమాండ్ మేరకు గత ప్రభుత్వంలో 141 మున్సిపాలిటీల్లో రూ. 282. కోట్లతో ఒక్కోదానికి రెండు కోట్లు తో బిల్డింగ్ మిషన్లు ఇవ్వడానికి జీవో .94.ను విడుదల చేశారు.గతంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందించి రజకులకు ప్రత్యేక స్థలం కేటాయించి తోల్లవాగు వద్ద మోడ్రన్ ధోబి గాట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.దోబీ ఘాట్స్ లేకపోవడంతో తీవ్ర వర్షాకాల సమయంలో వరద తీవ్రత పెరగడంతో ప్రమాదకర పరిస్థితులలో రజకులు వృత్తి చేస్తూ జీవన గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వెంటనే స్పందించి రజకులకు దోబీఘట్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు,రజక వృత్తిదారులు కొదురుపాక అంజన్న,భాగ్య,ముత్తునూరి శంకరయ్య, పద్మ, కొండపర్తి బాపు, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## స్పందించిన ఎమ్మెల్యే

- ఇద్దరు టీచర్లను నియామకం

**టీ మీడియా, ఆగస్టు 30, పెబ్బేరు :**

మున్సిపాలిటీ పరిధిలో చెంచువాడలో ఉన్నమండల ప్రాథమిక పాఠశాలలో గతంలో 40 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లు ఉన్నారు ప్రస్తుతం 93 మంది విద్యార్థులు ఉండడంతో టీచర్లు కావాలని పాఠశాల ఉపాధ్యాయుడు చిన్న రాములు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా స్థానిక ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి పోగా తక్షణమే ఎంఈఓ జయరామ్ తో శనివార మాట్లాడి డిప్యూటేషన్ పై శనివారం ఇద్దరు టీచర్లను నియమించారు. పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు శనివారం కాంగ్రెస్ నాయకులు పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ చెంచువాడ పాఠశాల విషయం చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ఎంఈఓ జయరాములుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాఠశాల ఉపాధ్యాయులు మరియు పిల్లలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మోతే రాములు రామన్ గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటేశ్ సాగర్ మిర్చి వెంకటేష్ చెలిమిల్లరాములు పాల్గొన్నారు.

## మిల్క్ సెంటర్ ప్రారంభోత్సవం

- పాల్గొన్న కాంగ్రెస్నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 30 ,పెబ్బేరు :**



శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ చౌరస్తా లో కంచిరావు పల్లి గ్రామానికి చెందిన కోటేశ్వర్ గౌడ్ రాము నూతనంగా ప్రారంభించిన రాజేశ్వరి మిల్క్ సెంటర్ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని యజమానులకు అభినందనలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు యాపర్ల రాంరెడ్డి బునాదీపురం నరేందర్ మాజీ కౌన్సిలర్ అశ్విని సత్యా నారాయణ శ్యామ్ సుందర్ గౌడ్ మున్సిపాలిటీ మైనార్టీ అధ్యక్షులు 8వ వార్డ్ ఇంచార్జి జహంగీర్ యువ నాయకులు గోనెల కురుమూర్తి ముదిరాజ్ కటికల వినోద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును చెంప మీద కొట్టిన ఎస్ఐ

**టీ మీడియా ,ఆగస్టు 30 ,ఆత్మకూరు :**



నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరులో యూరియా అడిగిన రైతును చెంప మీద కొట్టిన ఎస్ఐఈ ప్రభుత్వంలో తమకు విలువ లేదని యూరియా ఇవ్వకుండా తిరిగి తమనే కొడుతున్నారని రైతుల ఆవేదన, రైతు చెంపపై కొట్టిన ఎస్సైని వెంటనే సస్పెండ్ చేయాలని రైతులు డిమాండ్ చేయడం జరిగింది.

## ఈ శ్రమ్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్

**టీ మీడియా, ఆగస్టు 30, వనపర్తి ప్రతినిధి :**



అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఇ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందని, అసంఘటిత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ తెలిపారు. శనివారం అంబేద్కర్ చౌక్ లేబర్ అడ్డా లో ఇ శ్రమ్ కార్డు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే, వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందన్నారు వాస్తవానికి, రిజిస్టర్డ్ కార్మికుడు ప్రమాదానికి గురైతే, మరణం లేదా అంగవైకల్యం సంభవించి నట్లయితే, అతనికి రూ.2 లక్షలు బీమా సంస్థ చెల్లిస్తుందని,ఇది కాకుండా, కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం పొందితే, అప్పుడు అతనికి ఈ పథకం కింద లక్ష రూపాయలు లభిస్తుందన్నారు. అనంతరం పలువురికి ఇ శ్రమ్ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఫీ, మద్దిలేటి, నిశాంత్ సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాఖ్య విధానాన్ని బలోపేతం చెయ్యాలి

### అన్ని రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ


**టి మీడియా, ఆగస్టు 30, చెన్నై :**

కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. నిజమైన సమాఖ్య విధానాన్ని బలోపేతం చేయాలని అందులో కోరారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య సంబంధాన్ని అధ్యయనం చేయడానికి తమిళనాడు సర్కార్ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ వెబ్‌సైట్‌లో తమ అభిప్రాయాలను పంచుకోవాలని కోరారు.

**రాష్ట్ర ప్రాధాన్యాలను ప్రభావితం చేస్తాయి**

కేంద్ర స్థాయిలో పెద్ద మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. అవి రాష్ట్ర విధులను ఖూనీ చేస్తాయి. ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లకు సంబంధించిన షరతులను, కేంద్ర పథకాల మార్గదర్శకాలను, కొన్ని ఆమోదాలను, రాష్ట్ర ప్రాధాన్యాలను అవి ప్రభావితం చేస్తాయి" అని స్టాలిన్ తన లేఖ? లేఖలో ఆరోపించారు. "ఇప్పుడు మనం నిర్ణయాత్మక సమయంలో ఉన్నాం. ఈ పరిణామాలను తిరిగి అంచనా వేయడం, నిజమైన సమాఖ్యవాదాన్ని బలోపేతం చేసే భవిష్యత్తు ప్రణాళికను సృష్టించడం అవసరం" అని స్టాలిన్ అన్నారు.

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు**




కేంద్రం, రాష్ట్రాల సంబంధాలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ అధ్యక్షతన తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ గురించి ప్రస్తావించారు స్టాలిన్. ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ మాజీ వైస్- ఛాన్సలర్ కె. అశోక్ వర్ధన్ శెట్టి, తమిళనాడు ప్లానింగ్ కమిషన్ మాజీ వైస్- ఛాన్స?లర్ ఎం. నాగనాథన్ ఆ కమిటీలో ప్యానెల్ సభ్యులుగా ఉన్నారని స్టాలిన్ తెలిపారు.

**వివరణాత్మక ప్రతిస్పందనలను ఇవ్వండి!**

ఆ కమిటీ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అభిప్రాయాలను సేకరించడానికి ఒక ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని సిద్ధం చేసిందని స్టాలిన్ వెల్లడించారు. ఆగస్టు 23వ తేదీన కేంద్రం- రాష్ట్ర సంబంధాలపై జరిగిన సెమినార్‌లో ఆయన దీనిని ప్రారంభించారు. ముఖ్యమంత్రులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, సంబంధిత విభాగాలు ప్రశ్నాపత్రాన్ని పరిశీలించి వివరణాత్మక ప్రతిస్పందనలను అందించాలని ఆయన కోరారు.

**క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనది**

అన్ని రాష్ట్రాల సమష్టి సంకల్పాన్ని ప్రతిబింబించే పత్రాన్ని రూపొందించడంలో, దేశ సమాఖ్య పునాదులను బలోపేతం చేయడంలో క్రియాశీల భాగస్వామ్యం అమూల్యమైనదని స్టాలిన్ అన్నారు. అటువంటి ప్రయత్నం రాజకీయాలు, పక్షపాతానికి అతీతంగా ఉంటుందని తమిళనాడు ముఖ్యమంత్రి తెలిపారు. అంతా కలిసి, మన రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని పునరుద్ధరించుకుందామని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు బలమైన, న్యాయమైన, సమాఖ్యమైన ఐక్యతను అందిద్దామని చెప్పారు.

**ముందు సమావేశం- ఆ తర్వాత లేఖ**

అయితే దేశంలోని సంకీర్ణ పార్టీలు పాలించే రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశం దిల్లీలో శుక్రవారం జరిగింది. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు, కేరళ ఆర్థిక మంత్రి కేఎన్ బాల గోపాల్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ తదితరులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. అదే సయమంలో తమిళనాడు సీఎం స్టాలిన్ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధాన రాజకీయ పార్టీ నాయకులకు రాసిన లేఖ ప్రాముఖ్యాన్ని




## నీటి కుంటలలోకి చేప పిల్లలు

- పాల్గొన్న కమిషనర్ జె.అరుణ శ్రీ....

**టీ మీడియా,ఆగస్టు 30,రామగుండం ప్రతినిధి :**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,శనివారం దోమల లార్వా తినే గ%శీ%బ్బూషియా చేపపిల్లలను నీటి కుంటలలో వదిలారు.మత్స్య శాఖ సహకారంతో మొదటి దఫాలో ఐదు వేల గ%శీ%బ్బూషియా చేప పిల్లలను కరీంనగర్ నుండి తెప్పించి,డివిజన్ లలో గుర్తించిన కుంటలు,నీరు ఎక్కువగా నిలిచి ఉండే ప్రాంతాల్లో ఈ చేపలను వదిలినట్లు కమిషనర్ తెలిపారు.లార్వా అంతరించిపోతే దోమలు సంతతి పెరగడానికి అవకాశం ఉండదని అన్నారు.దోమల నిర్మూలనకు ఫాగింగ్,ఆయిల్ బాల్స్ వేయడం,స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు క్లీన్ లీ నెస్ టార్గెట్ యూనిట్స్ (సి టి యు ) కూడా గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం శనివారం గౌతమి నగర్ ప్రాంతంలో చిన్న చిన్న నీటి కుంటలను గుర్తించి నీరు నిలువ ఉండకుండా జి సి బి యంత్రం తో చదును చేయించినట్లు తెలిపారు. ప్రజలు కూడా దోమ కాటు కు గురి కాకుండా కిటికీలకు జాలీలు అమర్చుకోవడం , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని కోరారు.



## విఘ్నేశ్వరుణ్ణి వద్ద మహిళలు పూజలు

**టి మీడియా, ఆగష్టు 30, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గణేష్ నవరాత్రోత్సవాలల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మహిళలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు కత్తుల నాగలక్ష్మి, బంక నాగరత్నం, భాను, హారిక, సూరపల్లి అరుణ, కటారి ఉమ, చిన్నారులు బంక కృతిక (పింకీ), కత్తుల రిషిత, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## వినాయక నిమజ్జన డీజేకి అనుమతులు లేవు

- సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరిక

**టి మీడియా, ఆగస్టు 30, ముదిగొండ:**




మండల కేంద్రమైన ముదిగొండ తో పాటు మండల పరిధిలోని గ్రామాలలో వినాయక నిమజ్జనానికి డిజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టం పరమైన చర్యలు తప్పవని మండల సీఐ వడ్డేపల్లి మురళీ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలు గానీ, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించిన, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకొని నిమజ్జాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రైసులు చేసిన, డీజేలను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ మురళీ కోరారు.



## రూ.50 వేల బీమా అందజేత


**టి మీడియా, ఆగస్టు 30, ముదిగొండ:**

న్యూ లక్ష్మీపురానికి చెందిన బాణాల చక్రపాణి అనే రైతు ఇటీవల మరణించడంతో ఆయన భార్య అరుణకు రూ.50 వేల బీమా చెక్కును సొసైటీ కార్యాలయంలో అందజేసిన చైర్మన్ తుపాకు యలగొండ స్వామి... కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ భట్టు పురుషోత్తం, సీఈవో వెంకటరత్నం, సిబ్బంది భాషా,మధు జాన్మియా,ప్రసాద్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుణ్ణి దర్శించుకున్న శైలెందర్ రెడ్డి

**టి మీడియా,ఆగష్టు 30, ఎండపల్లి:**

రాజారాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని శనివారం వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి దర్శించుకున్నారు. పద్మశాలి సంఘము ఆదర్శ యూత్‌ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నగణేష్, నవరాత్రోత్సవాలల్లోభాగంగా ఆయనమహా గణపతినిదర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శైలెందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గాండ్ల చంద్రమౌళి, సోమిశెట్టి రమేష్,గాజుల లక్ష్మణ్,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్,మ్యాకల సంతోష్,గాజుల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, వెంకటస్వామి,మన్నె జితేందర్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# కర్ణాటక మీదుగా కామారెడ్డికి గాలులు

- కుంభవృష్టికి ఇవే కారణం
- 2వ తేదీ తర్వాత మళ్లీ భారీ వర్షాలు
- వాతావరణ శాఖ డైరెక్టర్ డాక్టర్.కె.నాగరత్



**టి మీడియా, ఆగస్టు 30, హైదరాబాద్ బ్యూరో :**
అరేబియా సముద్రం నుంచి మంగళవారం రాత్రి బలమైన తేమతో కూడిన పడమటి గాలులు కర్ణాటక మీదుగా కామారెడ్డి ప్రాంతానికి చేరాయి. బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడన ప్రభావం, దాని అనుబంధ ఉపరితల ఆవర్తన పరిస్థితులు కూడా తోడై కామారెడ్డి జిల్లాలో బుధవారం ఒక్కసారిగా కుండపోతగా వాన కురిసింది.' అని హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.నాగరత్న పేర్కొన్నారు. ఈ జిల్లాలో అత్యధికంగా 44 సెం.మీలు నమోదైందని వెల్లడించారు. చాలా ప్రాంతాల్లో 25 సెం.మీకు పైగా వర్షం కురిసింది.

**తుపాన్లు లేకున్నా భారీ వర్షాలు**
గాలి విచ్ఛిత్తి, తేమ శాతం, ఉష్ణోగ్రత తదితర పారామీటర్లు మారుతుండటంతో అప్పటికప్పుడు అల్పపీడన ప్రాంతాలు ఏర్పడుతూ కుంభవృష్టికి కారణమవుతుందని ఆమె పేర్కొన్నారు. మరింత కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు రాష్ట్రంలో నాలుగు కొత్త అబ్జర్వేటరీల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. తుపాన్లు ఏవీ లేకున్నా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం అందరినీ కలవరపరుస్తున్న నేపథ్యంలో ఆమె 'ఈటీవీ భారత్?'తో మాట్లాడారు. పలు వివరాలు వెల్లడించారు.

**హఠాత్తుగా భారీ వర్షాలు ఏమిటి?**
సముద్రాల ఉపరితల వాయువుల కదలికలను బట్టి వాతావరణ పరిస్థితులు మారుతుంటాయి. గాలులు భూ ఉపరితలంపైకి చేరిన అనంతరం తేమ శాతం, ఉష్ణోగ్రతలతో మేఘాలు ఏర్పడతాయి. పొలాలు, అడవులు, నీటి వనరులున్న ప్రాంతాల్లో ఆ మేఘాలు చల్లబడటానికి అవకాశముంది. లేదా ఉష్ణోగ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో అల్పపీడనం ఉండటంతో అటువైపు మేఘాలు కదిలి అక్కడ ఒక్కసారిగా కురుస్తుంటాయి. ఇదే తరహాలో రాష్ట్రంలో ఇటీవల అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి.

**రుతుపవన ప్రభావం లేదా?**
వర్షాలు రెండు రకాలు. తుపాన్లతో వచ్చేవి, రుతుపవన ప్రభావంతో వచ్చేవి. ఇప్పుడు కురుస్తున్నవి రుతు పవన ప్రభావంతో ఏర్పడుతున్న అల్పపీడనం, ఉపరితల ఆవర్తన వానలు. ఏ విషయాన్నైనా చూసే చెప్పగలం.

**మరింత కచ్చితమైన సమాచారం ఇవ్వలేమా**
అందుబాటులో ఉన్న సాంకేతికతతో ప్రస్తుతం దాదాపు కచ్చితమైన సమాచారాన్నే ఇస్తున్నాం. 21 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు, టీజీడీపీఎస్‌కు చెందిన 225 కేంద్రాల్లోని కొన్నింటి నుంచి డేటా తీసుకుని సమాచారం ఇస్తున్నాం. మరింత కచ్చితత్వం సమాచారం కోసం మెదక్, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నాలుగు వాతావరణ అబ్జర్వేటరీలు ఏర్పాటు చేయనున్నాం. వీటికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగా మరికొంత సమాచారం అడిగారు.

**హైడ్రాతో సమన్వయం చేసుకుని :** ఇవి ఏర్పాటైతే నలుదిశలా సమాచారం అందుబాటులోకి వస్తుంది. జీహెచ్ఎంసీ పరిధిలో హైడ్రాతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు బులెటిన్లు కూడా ఇస్తున్నాం. ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నాం. జాగ్రత్తలు పాటించాలని చెప్తున్నాం.

**మళ్లీ అత్యంత భారీ వర్షాల ముప్పు ఉందా..?**
వచ్చే నెల 2వ తేదీ తర్వాత మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముప్పు ఉంటుందా లేదా అన్నది ఇప్పుడే కచ్చితంగా అంచనా వేయలేం. భారీ వర్షాలు కురవడానికి మాత్రం అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి.



# పోలీస్ కమిషనరేట్‌లో అన్నదానం

**టీ మీడియా,ఆగస్టు 30,రామగుండం ప్రతినిధి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం కు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్,పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొని సీపీ స్వయంగా (మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ),బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని,లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి అధికారులు భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,ఏఓ శ్రీనివాస్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు,ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్,శేఖర్,మల్లేశం, ఆర్ఎస్ఐ లు,స్పెషల్ పార్టీ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది, సీపీఓ,వివిధ పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా ,ఆగస్టు 30 ,చిన్నచింతకుంట :**
వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ సీసీ కుంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులందరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచాలని, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భూత్పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, సీసీ కుంట సబ్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్, ఏఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ....

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**టీ మీడియా,ఆగస్టు 30,రామగుండం ప్రతినిధి:**
నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు.రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు.దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనితెలిపారు. అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని,దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలనిపేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హస్టల్స్ ను,ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ,పరిశీలించి, జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి లో చేరిన వర్షపు నీరు

**టీ మీడియా, ఆగస్టు 30 ,ఆత్మకూర్:**
ఆత్మకూరు పట్టణంలో కురిసిన చిన్నపాటి వర్షానికి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని కి వర్షపు నీరు చేరింది ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స కొరకు వచ్చిన రోగులు సైతం ఇబ్బంది పడుతున్నారు మంత్రి వర్యులు ఈ సమస్య పై దృష్టి సారించి సమస్య ను తొందర గా పరిష్కరించి ఆత్మకూరు పట్టణం లో ని 100 పడకల నూతన ఆసుపత్రి ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఆటోమేటిక్ మీటర్ రీడింగ్ మిషన్లు

- బిల్లుల అందజేతలో పారదర్శకత



**టీ మీడియా ,ఆగస్టు 30 , హైదరాబాద్ :**
మానవ రహిత 'ఆటోమేటిక్ మీటర్ రీడింగ్' దిశగ ఉత్తర మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్?) అడుగులు వేస్తోంది. బిల్లులు అందజేతలో వేగం రూపంలో పారదర్శకతను పెంచేందుకు, విద్యుత్తు వినియోగదారులకు బిల్లింగ్ సమస్యలు లేకుండా చూసేందుకు ఆటోమేటిక్ మీటర్ రీడింగ్? (ఏఎంఆర్)లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో తొలుత పారిశ్రామిక రంగంలో అధిక సామర్థ్యం విద్యుత్తు వినియోగించే పరిశ్రమలకు వీటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. అనంతరం ఇతర సర్వీసులకు సైతం విస్తరించాలని సంస్థ యోచిస్తోంది.ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు సంబంధించి 3,730 విద్యుత్తు సర్వీసులున్నాయి. వీటిలో హైటెన్షన్? విద్యుత్తు (55 హెచ్?పీ మించి) వినియోగించే 1,050 సర్వీసులకు తొలి విడతగా ఆటోమేటిక్? మీటర్? రీడింగ్? (ఏఎంఆర్) మీటర్లను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనున్నారు. ఇంకో నెల రోజుల్లో ఈ పని పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ సర్వీసులను ఖమ్మం నగరంలో రెండు, కైకొండయిగూడెంలో రెండు, ఏదులాపురంలలో ఏర్పాటు చేశారు. భద్రాద్రి జిల్లాలో మొదటి దశలో 400 హైటెన్షన్? విద్యుత్? సర్వీసులకు ఏఎంఆర్?ను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

**ఆ సమస్యను అధిగమించేందుకే ఏఎంఆర్**
పరిశ్రమల్లో మీటరు రీడింగ్?ను హైఓల్టేజీ (హెచ్?టీ) విద్యుత్తు వాడుకునే కేటగిరీలో 55 హెచ్?పీకి మించి సామర్థ్యం ఉంటే ఏడీఈ స్థాయి అధికారి, 55 హెచ్?పీలోపు ఉంటే ఏఈ స్థాయి అధికారి సేకరిస్తారు. నాన్? స్లాబ్? రీడింగ్?ని లైన్? ఇన్?స్పెక్టర్లు, స్లాబ్? రీడర్?ను ప్రైవేట్, జూనియర్? లైన్?మెన్లు సేకరిస్తారు. మీటరు రీడింగ్ నమోదులో రోజులు ఆలస్యమైతే స్లాబ్? రేటు మారిపోతుంది. ఈ కారణంగా కరెంటు బిల్లు ఎక్కువగా వస్తోందన్న ఫిర్యాదులు తరచూ వస్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఏఎంఆర్? విధానాన్ని సంస్థ ఎంచుకుంది.

**దశలవారీగా అన్ని విభాగాల్లో ఏర్పాటు**
ఏఎంఆర్ అంటే స్మార్ట్ మీటర్ సిస్టం ఇది విద్యుత్తు వినియోగాన్ని కొలిచే సాధనం అని ఎస్ఈ శ్రీనివాసాచారి తెలిపారు. ఈ మీటరులో 4జీ కమ్యూనికేషన్? సిమ్?ను బిగిస్తారని చెప్పారు. దీంతో నమోదైన డేటా ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా వరంగల్లులోని సెంట్రల్? సర్వర్?కు చేరుతుందని అన్నారు. సిబ్బంది ఖర్చు లేకుండా 30 రోజుల్లో కచ్చితమైన బిల్లింగ్ పూర్తవుతుందని తెలిపారు. దీనిద్వారా విద్యుత్తు సరఫరాలో వచ్చే హెచ్చు తగ్గులను సులభంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు. దశలవారీగా అన్ని విభాగాలకూ వీటిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి

- సీఎం చంద్రబాబు
- ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యతనాది



కాపాడుకున్నామని గుర్తు చేశారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ ఎన్డీయే అని, సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన పార్టీ ఎన్డీయే అని తెలిపారు.వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా: తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తున్నామని, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలిచ్చి మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్న సీఎం, ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గానికి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, వేలమందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని మాటిచ్చారు. తాను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తానన్న సీఎం, పవిత్రమైన సంకల్పం ఉంటే జయప్రదమవుతుందని చెప్పారు.రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని, 2014-2019లో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500 కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టారని, గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటనుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశామని ఎద్దేవా చేశారు. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులను చూశామని, అసత్యాలు చెప్పడంలో వైఎస్సార్సీపీ దిట్ట అని మండిపడ్డారు. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే పని అని, నీళ్లు వచ్చేసరికి వైఎస్సార్సీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారమని ధ్వజమెత్తారు.నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం: ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత తనదని, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయని, గొలుసుకట్టు చెరువులు ఉన్నాయని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉందన్న చంద్రబాబు, నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం అని, చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమని అన్నారు. కృష్ణా జలాలు 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత టీడీపీది అని, ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెలుగుదేశం అని పేర్కొన్నారు.హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుందని, 33 లక్షలమందికి తాగునీరు అందుబాటులో ఉంటుందని చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయని, ఫేజ్-1 కింద 2 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 కింద 4 లక్షల ఎకరాలకు నీరందుతోందన్నారు. కర్నూలులో కృష్ణగిరి, పత్తికొండ రిజర్వాయర్లకు, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్‌కు, పెన్నాఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు నీళు నింపామని గుర్తు చేశారు. ఇవాళ కుప్పానికి నీళ్లొచ్చాయన్న సీఎం, రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

**నీళ్లు సద్వినియోగం చేసుకోవాలి**
రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందని, పోలవరం - బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నా నది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలన్న సీఎం, నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నేతలకు సూచిస్తున్నానని చెప్పారు. నీళ్లు ఉన్నప్పుడు తెలియదని, అవి లేనప్పుడే వాటి విలువ తెలుస్తుందని అన్నారు. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యమని వెల్లడించారు.పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోంది: ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నామన్న చంద్రబాబు, అభివృద్ధి యజ్ఞాన్ని భగ్నం చేయడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారని, మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని సవాల్ విసిరారు. వైఎస్సార్సీపీ ఒక విషవృక్షంగా తయారైందన్న చంద్రబాబు, మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. పరమసముద్రం నిండు సముద్రంగా కనిపిస్తోందని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తన సంకల్పాన్ని దెబ్బతీయలేరని చంద్రబాబు స్పష్టం చేశారు.రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేసుకున్నామని, హంద్రీనీవా, గాలేరు-నగరి పూర్తి చేసి అన్ని రిజర్వాయర్లకు నీళ్లిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రశాంతమైన కుప్పంలో రప్పారప్పా రాజకీయాలు చేయాలని చూశారన్న చంద్రబాబు, ఇలాంటి రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్టలో ఏమైందో అందరూ చూశారని, రాజకీయం అంటే సేవాభావం ఉండాలని, రౌడీయిజం కాదని హితవు పలికారు.

# అల్పపీడనం ప్రభావం

## తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు

సెప్టెంబర్ 3వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. నైరుతి వైపునకు వంగి ఒందని పేర్కొంది.ఈ క్రమంలో శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్య, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. సెప్టెంబర్ ఒకటిన రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.2న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.